యువకులే..హిజ్రాల టార్గెట్

- **జిల్లాలో ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా మృతి**
- **వారి చావులకు ట్రాన్స్‌జెండర్సే...కారణమంటున్న బాధిత కుటుంబాలు**
- **రామకృష్ణ మృతిఘటనలో హిజ్రా పరారీలో ఉన్నట్లు పుకార్లు**

గద్వాల అర్బన్, ఏప్రిల్ 18: జిల్లాలో కొంత కాలంగా హిజ్రాలు చెలరేగిపోతున్నారు. వారి ఆగడాలకు అంతు లేకుండా పోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో ప్రశాంతంగా శుభకార్యాలు చేసుకుందామంటే ప్రజలకు హిజ్రాల భయం పట్టుకుంది. శుభకార్యం ఉందంటే చాలు.. క్షణాల్లో అక్కడికి వాలిపోయి అడిగినంత డబ్బు ఇవ్వాల్సిందే అన్నట్లుగా ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నట్లు సమాచారం. అలాగే జిల్లాలో ప్రధాన రహదారుల వద్ద నిల్చోని డబ్బులు ఇవ్వాలని వాహనదారులను బెదిరింపులకు గురిచేస్తున్న ఘటనలు కోకొల్లలు. ఈ వ్యవహారానికి సంబంధించి పోలీస్ అధికారులకు సమాచారం అందిస్తే...రెండురోజుల పాటు గమ్మున ఉండి మూడోరోజు మళ్లీ తంతు వ్యవహారాలు చేయడంపై పరపాటిగా మారిందని జిల్లా ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. ఈ వ్యవహారాలు పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజల కోరుతున్నారు.

యువకులే హిజ్రాల టార్గెట్. యువకులను మచ్చిక చేసుకునేందుకు పలు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. మచ్చిక చేసుకున్న అనంతరం యువకుల మృతికి కారకులైవుతున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. ఈ మధ్యనే జిల్లా కేంద్రంలో ఓ యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. యువకుడి మృతికి ఓ హిజ్రా కారణమైందని కుటుంబ సభ్యులు ఆరోపించినట్లు తెలిసింది. ఈ వ్యవహారానికి సంబంధించి పోలీస్‌లు పూర్తి విషయాలు ఆరా తీశారు. ఈ ఘటన మరవక ముందే మల్దకల్ మండలకేంద్రానికి చెందిన మరో యువకుడు అనుమానాస్పదంగా మృతిచెందాడు. ఈ యువకుడి మృతికి కారణం ఓ హిజ్రా అని యువకుడి బంధువులు జిల్లా కేంద్రంలో ధర్నా చేపట్టారు. అయితే యువకులను టార్గెట్ చేసి చంపుతున్న హిజ్రాలపై పోలీసులు చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. మల్దకల్‌కు చెందిన యువకుడి మృతికి కారణమైన హిజ్రాను అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు దృష్టి సారిస్తున్నట్లు సమాచారం. యువకుడు మృతిచెందిన విషయం తెలుసుకున్న హిజ్రా... తనను పోలీసులు పట్టుకుంటే తప్పకుండా చర్యలు తీసుకుంటారని గమనించి జిల్లా నుంచి పరారైనట్లు నాలుగు రోజుల నుంచి పెద్ద మొత్తంలో పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ విషయానికి సంబంధించి గద్వాల సీఐ శ్రీను వివరణ కోరగా.. యువకుడి మృతికి కారణమైన హిజ్రా కదలికపై ప్రత్యేక పోలీస్ బృందంతో ఆరా తీస్తున్నాం. కేసుకు సంబంధించి పూర్తి విషయాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

హిజ్రాలు వేధిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలి

హిజ్రాలు యువకులను వేధిస్తే తక్షణమే పోలీసులను ఆశ్రయించాలి. జిల్లాకేంద్రంతోపాటు జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో జరిగే శుభకార్యాల్లో హిజ్రాలు వెళ్లి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. అలాగే హిజ్రాల నుంచి కొంతమంది యువకులు వేధింపులకు గురవుతున్న ఘటనలు కూడా ఉన్నట్లు తెలిసింది. ఈ వ్యవహారాలన్నింటిపై పోలీస్ శాఖ దృష్టి సారించి హిజ్రాల కదలికలపై నిఘా పెట్టింది. యువకులు కూడా వారు వ్యవహరించే తీరు మార్చుకోవాలని, ఈజీ మనికోసం తప్పటడుగులు వేస్తున్నారు.. అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలి. నిజాయితీగా కష్టపడి చేస్తే ఏ పని అయిన సాధ్యమవుతుంది.. యువత కష్టాన్ని నమ్ముకొని ముందుకు సాగాలి.

- మొగిలయ్య, డీఎస్పీ

మంత్రి పర్యటన సభ స్థలం పరిశీలన

మంత్రి సభ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ సంతోష్‌కుమార్, చిత్రంలో ఎమ్మెల్యే బండ్ల

ధరూరు, ఏప్రిల్18 : మండల కేంద్రంలో శనివారం తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసే భూ భారతి చట్టం అవగాహన సదస్సు సభ స్థలాన్ని కలెక్టర్ సంతోష్‌కుమార్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సభకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతున్నందున ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సభకు వచ్చే రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు సజావుగా చూసుకోవాలన్నారు. తాగునీటి సౌకర్యం, టెంట్ మైక్, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని ఏర్పాట్లు సమీక్షించాలని తాసీల్దార్‌కు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్పీ శ్రీనివాస రావు, ఆర్డీవో శ్రీనివాసరావు, తాసీల్దార్ భూపాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీరంగాపురానికి పర్యాటక శోభ కల్పించాలి

- **బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌రెడ్డి**

శ్రీరంగాపురంలో పర్యటిస్తున్న రాచాల యుగంధర్‌గౌడ్

పెబ్బేరు, ఏప్రిల్ 18 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీరంగాపురంలోని శ్రీరంగనాథస్వామి ఆలయానికి పర్యాటక శోభ కల్పించాలని రాష్ట్ర బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మార్నింగ్ వాక్ సందర్భంగా శుక్రవారం ఆయన శ్రీరంగాపురంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంతో చారిత్రక నేపథ్యం, ప్రాశస్త్యం గల రంగనాథ ఆలయానికి నానా టికి భక్తుల రద్దీ పెరుగుతోందన్నారు. ఆలయం చుట్టూ రంగసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నీటితో కళకళలాడుతూ పర్యాటకులను ఆకర్శిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో పలు వసతులు కల్పిస్తూ ప్రత్యేక నిధుల ద్వారా ఆలయాన్ని పర్యాటకంగా అభివృద్ధి పరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, శ్రీరంగాపురంలో 30 పడకల దవాఖానతో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని, రంగసముద్రం కట్ట కింద ఉన్న ఇండ్ల వారికి పునరావాసం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కార్యదర్శి వీవీ గౌడ్, మండల అధ్యక్షుడు ధర్మేంద్రసాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేశ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికే పరిమితమైన డయాలసిస్ సెంటర్

- **ఏఐవైఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ ఆరోపణ**

ఆత్మకూర్ డయాలసిస్ సెంటర్‌లో సేవలు అందించాలని డిమాండ్ చేస్తున్న ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్

అమరచింత, ఏప్రిల్ 18: నాలుగునెలల కిందట ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో ఆరోగ్య శాఖ అధికారులు ఆగమేఘాల మీద వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కీడ్నివ్యాధిగ్రస్తులకు సేవలు అందించేందుకు అట్టహాసంగా ప్రారంభించిన డయాలసిస్ సెంటర్ కేవలం ప్రచారానికే పరిమితమైందని ఇప్పటివరకు ఒక్క రోగికి కూడా ఇక్కడ డయాలసిస్ సేవలు అందలేదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి కుతుబ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన కీడ్ని వ్యాధిగ్రస్తులతో కలిసి ఆత్మకూర్ దవాఖాన ఆవరణలోని డయాలసిస్ సెంటర్ పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మక్తల్ నియోజకవర్గంలోని నర్వ, ఆత్మకూర్, అమరచింత మండలాల్లోని డయాలసిస్ బాధితులు వైద్యం కోసం నలబై కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా దవాఖానకు పోవాలన్నారు. ఈ సమస్యను తీర్చడానికి మూడు మండలాల ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆత్మకూర్ పట్టణంలోని దవాఖాన ఆవరణలో డయాలసిస్ సెంటర్‌ను మంత్రి, ఎమ్మెల్యే ప్రారంభించారు. కానీ ఆ మరసటి రోజే ఇక్కడ ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రాల పరిక రాలను అధికారులు జిల్లా దవాఖానకు తరలించి చేతులు దులుపుకున్నారని కుతూబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆత్మకూర్ డయాలసిస్ సెంటర్‌లో పరికరాలను ఏర్పాటు చేసి రోగులకు సేవలను అందించాలని లేకపోతే ఏఐవైఫ్ ఆధ్వర్యంలో దవాఖాన ఎదుట ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I am **SALMA SULTANA** mother of **MALAK MAHBOOB** D/o **MAHBOOB HUSSAIN** R/o H.No. 1-8-71/C, TD Gutta Firestation, Mahbubnagar Town& Dist my daughter old name is **MALAK MOHAMMED** D/o **MAHBOOB HUSSAIN.** I have changed her name as **MALAK MAHBOOB** D/o **MAHBOOB HUSSAIN.**

NT-MBNR

CHANGE OF NAME

★ I am **SALMA SULTANA** mother of **SAMAIRA MAHBOOB** D/o **MAHBOOB HUSSAIN** R/o H.No. 1-8-71/C, T D Gutta Fire station, Mahbubnagar town& Dist my daughter old name is **SAMAIRA** D/o **MAHBOOB HUSSAIN,** I have changed her name as **SAMAIRA MAHBOOB** D/o **MAHBOOB HUSSAIN.**

NT-MBNR

CHANGE OF NAME

★ I am **SALMA SULTANA** mother of **IBRAHIM HUSSAIN** S/o **MAHBOOB HUSSAIN** R/o H.No. 1-8-71/C, T D Gutta Firestation, Mahbubnagar town& Dist my son old name is **MOHAMMED IBRAHIM MAHBOOB HUSSAIN** S/o **MAHBOOB HUSSAIN,** I have changed his name as **IBRAHIM HUSSAIN** S/o **MAHBOOB HUSSAIN.**

NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

చలో వరంగల్ బహిరంగ సభ వాల్ పోస్టర్ విడుదల

గోపాల్‌పేట, ఏప్రిల్ 18 : ఈనెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని కోరుతూ మండలంలోని బుద్ధారంలో పార్టీ నాయకులు చలో వరంగల్ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటై 25ఏండ్లు కావడంతో ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరుగనున్న పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, శివకుమార్ మాజీ ఎంపీటీసీ శేఖర్‌గౌడ్, నాయకులు రాందాస్, పూల్యా నాయక్, ఓంకార్, ఎండీ గౌస్, శేఖర్, లక్ష్మయ్య, కుర్మయ్య, రాజు, యాదయ్య, రవి, రాఘవేందర్, నారాయణ, హన్మంతు, నర్సింహ, రాములు, కొండయ్య, వెంకటయ్య, చంద్రయ్య, బలరాం, ఆంజనేయులు, చంద్రమౌలి, బొక్కలయ్య తదితరులు పాల్గొన్నారు.

బుద్ధారంలో చలో వరంగల్ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న బీ ఆర్ఎస్ నాయకులు

పెబ్బేరులో పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, ఏప్రిల్ 18: పెబ్బేరు బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం చలో వరంగల్ పార్టీ రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు తరలిరావాలని వారు కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాములు, వెంకటేశ్, రాజశేఖర్, సత్యారెడ్డి, మాధవరెడ్డి, వీరస్వామి, మొగులయ్య, రమేశ్, యాదగిరి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెబ్బేరు, ఏప్రిల్ 18: పెబ్బేరుకు సమీపంలోని బైపాస్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలైనట్లు ఎస్సై యుగంధర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి పట్టణానికి చెందిన శటమోని ఎల్లస్వామి (35) టీవీఎస్ ఎక్సెల్‌పై పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లి తిరిగి వస్తుండగా జాతీయరహదారిపై హైదరాబాద్ నుంచి వెళ్తున్న కారు ఢీ కొట్టడంతో తీవ్రగాయాలకు గురైన ఆయన అక్కడి కక్కడే మృతి చెందాడన్నారు. ఆయన భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన చెప్పారు.

అధికార పార్టీ అండతో ఇసుక దందా

- **ఎండ్ల బండ్లతో డంపులు**
- **పట్టించుకోని అధికారులు**

రాజోళి, ఏప్రిల్ 18 : రాజోళి మండల కేంద్ర శివారులో ఉన్న తుంగభద్ర నది నుంచి అధికార పార్టీ నాయకుల అండతో ఇసుక అక్రమ దందా సాగుతుంది. ఇసుక అక్రమ రవాణపై ఆరోపణలు రావడంతో అధికారులు కొన్ని రోజులు పర్యవేక్షణ చేసి అక్రమ దందాపై దాడులు నిర్వహించారు. ఉన్నతాధికారులు, అధికార పార్టీ నాయకుల వత్తిడితో మళ్లి ఇసుక దందా ప్రారంభమైంది. పగటి పూట ఎండ్ల బండ్లతో డంపులు ఏర్పాటు చేస్తూ రాత్రి సమయంలో మినీ టిప్పర్లతో అక్రమ ఇసుక దందా కొనసాగిస్తున్నారు. జిల్లాలో ఉన్న వివిధ మండలాలకు ఇసుక తరలిస్తూ సోమ్మును పోగు చేసుకుంటూ ప్రభుత్వ ఖాజానాకు గండి కొడుతున్నారు. ఈ విషయంపై తాసీల్దార్‌కు తెలుపగా అక్రమ ఇసుక దందాపై పర్యవేక్షణ పెంచుతామని అక్రమ దందా పాల్పడి వారిపై చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గోపాల్‌పేట, ఏప్రిల్ 18 : మండలంలోని పొల్కెపహాడ్, ఏదుట్ల గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం కాంగ్రెస్ ఉమ్మడి మండల ఇన్‌చార్జి మంద సత్యశీలారెడ్డి ప్రారంభించారు. అదే విధంగా తాడిపర్తిలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ సర్పంచ్ పేరి లోకారెడ్డి ప్రారంభించారు.

వ్యాయామం పోలీసులకు ఆత్మ రక్షణ కవచం

- **ఎస్పీ రావుల గిరిధర్**

సాయుధ దళ కార్యాలయంలో వ్యాయామశాలను ప్రారంభిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, ఏప్రిల్ 18 : వ్యాయామం పోలీసులకు ఆత్మరక్షణ కవచంగా ఉటుందని ప్రతిఒక్కరూ ప్రతిరోజూ వీలున్న సమయంలో వ్యాయాయం చేయడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ సాయుధ దళ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన వ్యాయామ శాలను ఎస్పీ ప్రారంభించారు. జిల్లాలోని వివిధ పోలీస్‌శాఖలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు వ్యాయామం చేశారు. చిన్నతనంలోనే షుగర్, బీపీ, థైరాయిడ్, రకరకాల వ్యాధులతో మానవుడి జీవితం ప్రశ్నార్థకంగా మారుతున్న ఈ తరుణంలో ప్రతిఒక్కరూ వ్యాయామంపై శ్రద్ధ పెట్టాలని ఎస్పీ సూచించారు. ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలు అందుబాటులో ఉంటాయని పీఆర్ పోలీసులతో పాటు సివిల్ , ఇతర పోలీసు అధి కారులు, సిబ్బంది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఎస్పీ చెప్పారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్ప లనా యుడు, రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లు రద్దు చేయాలని ధర్నా

కొత్తకోట, ఏప్రిల్18 : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని కొత్తకోట ముస్లిం పెద్దలు, నాయకులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తకోట పట్టణంలోని ముస్లింలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి అవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ.జబ్బార్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేసి రాజ్యాంగాన్ని కాపాడాలని అన్నారు. గో బ్యాక్ మోదీ అంటూ నినాదాలు చేస్తూ వక్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని, దేశాన్ని మతతత్వ రాజకీయాల నుంచి కాపాడాలన్నారు. ముస్లింలు ఈ దేశ మూల వాసులమని, వారి హక్కులు 75 ఏండ్ల నుంచి ఉందని, వక్ఫ్ ఆస్తులను తూట్లు పొడిచి అన్యాక్రాంతం చేయడం సబబు కాదని అన్నారు. దేశంలో మత ఘర్షణలు పెట్టే ప్రయత్నాన్ని కేంద్రం మోదీ సర్కార్ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు నిక్సన్, అవాజ్ సంఘం జిల్లా కార్యదర్శి యండీ. ఖాజా, ముస్లిం పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

వక్ఫ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని ర్యాలీ నిర్వహిస్తున్న కొత్తకోట ముస్లిం నాయకులు

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్

పాన్‌గల్, ఏప్రిల్ 18 : ప్రజాపాలనలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. మండలకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని 28గ్రామ పంచాయతీల్లో మొత్తం కలిపి 4,941 మంది లబ్ధిదారులను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేశారని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులను గుర్తించి బిల్లులు చెల్లించాలని కోరారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వేసవికాలం దృష్ట్యా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో సీపీఎం నాయకులు భీమయ్య, సూర్యవంశం రాము, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

పాన్‌గల్, ఏప్రిల్ 18 : బడీడు కలిగి బడిబయటి ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ బడిలో చేర్పించాలని ఎంఈవో శ్రీనివాసులు అన్నారు. మండలంలోని దవాజీపల్లిలో శుక్రవారం ఆయన ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ కోసం ఇంటింటి ప్రచారం చేశారు. ప్రభుత్వపాఠశాలలో చదివితే విద్యార్థులకు నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు ఎన్నో మౌలిక సదుపాయాలు అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కురుమూర్తి, ఉపాధ్యాయులు రాధాకృష్ణ, లక్ష్మణ్, పరమేశ్వరి, భాగ్యశ్రీ, శరణ్య పాల్గొన్నారు.

దవాజీపల్లిలో బడిబయటి పిల్లలకోసం ఇంటింటా తిరిగి ప్రచారం చేస్తున్న ఎంఈవో శ్రీనివాసులు, ఉపాధ్యాయులు

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

వనపర్తి టౌన్/గద్వాల రూరల్/అమరచింత/అయిజ/గట్టు ఏప్రిల్ 18 : గుడ్ ఫ్రై డే పర్వదినాన్ని పురస్కరించుకొని వనపర్తి , జోగుళాంబ గద్వాల జిల్లాలో వివిధ చర్చిలో శుక్రవారం క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవులు ఉపవాసాలు పాటించి యేసుక్రీస్తు స్మరణ చేసుకుంటూ ప్రార్థనలు చేశారు. సిలువలో యేసుక్రీస్తు పలికిన 7మాటలను చర్చి పాస్టర్లు క్రైస్తవులకు బోధించారు. అనంతరం ఆయా చర్చీల్లో పాస్టర్లను క్రైస్తవులకు సన్మానించారు.

వనపర్తి జిల్లా కేంద్రంలోని కల్వరి చర్చిలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంబీ చర్చిలో గీతాలు ఆలపిస్తున్న మహిళలు

'పంచముఖి'కి ప్రత్యేక బస్సులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 18 : ఈనెల 27న అమావాస్యను పురస్కరించుకొని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయానికి ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు డిపో మేనేజర్ వేణుగోపాల్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు వనపర్తి నుంచి బస్సు బయల్దేరి పంచముఖికి సాయంత్రం 6గంటల వరకు చేరుకుంటుందన్నారు. దర్శనం అనంతరం మంత్రాలయం వెళ్లి అక్కడ దర్శనం చేసుకొని తిరిగి పంచముఖికి చేరుకొని మరుసటి రోజు ఉదయం 5గంటల వరకు వనపర్తికి చేరుతుందని, ఈ అవకాశాన్ని భక్తులు, ప్రయాణికులు వినియోగించుకోవాలని డీఎం సూచించారు.

నేడు మండలానికి మంత్రి రాక

ధరూరు, ఏప్రిల్ 18 : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయానికి శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వస్తున్నట్లు కలెక్టర్ సంతోష్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మంత్రి పొంగులేటి భూ భారతి చట్టం –2025పై అవగాహన కల్పించేందుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9:15 గంటలకు తాసీల్దార్ కార్యాలయం సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

రక్తదాన శిబిరం విజయవంతం

రక్తదానం చేస్తున్న సభ్యులు

ఇటిక్యాల, ఏప్రిల్ 18 : స్నేహితుని జ్ఞాపకార్థం మండల కేంద్రానికి చెందిన యువజన సంఘం సభ్యులు శుక్రవారం రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటిక్యాలకు చెందిన తమ స్నేహితుడు భరత్‌రాజన్ జ్ఞాపకార్థం యువజన సభ్యులు 26 యూనిట్ల రక్తదానం చేసినట్లు యునాని మెడికల్ ఆఫీసర్ ముబీనా తెలిపారు. కార్యక్రమంలో రాజారవీంద్ర, ప్రతాప్, నరేశ్, రాజు, యాకోబు, విష్ణువర్ధన్‌రెడ్డి, సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన భవనం నిర్మించాలి

కొత్తకోట, ఏప్రిల్18 : నూతన ప్రభుత్వ బాలికల పాఠశాల భవన నిర్మాణం కోసం బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు వనపర్తి శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల విద్యార్థినులతో కలిసి శుక్రవారం పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తకోట మున్సిపాలిటీలోని ఏకైక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు సరైన తరగతి గదులు లేక ఆరుబయట అమ్మాయిలు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి విన్నవించగా పాఠశాలలోని పరిస్థితులను తానే స్వయంగా వీక్షించి 6 నెలల్లో నూతన భవనాన్ని నిర్మిస్తామని తెలిపారన్నారు. ఇప్పటికి 8నెలలు గడుస్తున్నా నూతన పాఠశాల భవన నిర్మాణం ఊసే లేదని ఆయన పే ర్కొన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలీటీ ఫండ్ కింద నిధులు విడుదలైనట్లు మీడియా ద్వారా తెలపడం కూడా జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వచ్చినప్పుడు చేతులు ముడుచుకొని నిలబడుతున్నారే తప్పా, పట్టణ అభివృద్ధి పనులు గురించి అడగడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకుల మాటలు ఎండమావులను తలపిస్తున్నాయని, ఇదిగో వస్తుంది, అదిగో వస్తుంది అని వూరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొమ్ము భరత్ భూషణ్, ఆవుల రాఘవేందర్ గౌడ్, కొత్తకోట బాలన్న, యాదిరెడ్డి, రమేశ్ చిలుకటి, చిన్న తిరుపతి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

కొత్తకోట, ఏప్రిల్18 : కొత్తకోట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి కొత్తకోట పట్టణానికి చెందిన అద్విక్‌సాగర్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పోతులపల్లి జయమ్మ శ్రీనివాసులు దంపతులు, వారి కుమారులు పోతులపల్లి కల్పన వినోద్ సాగర్, పోతుల పల్లి సవ్యశ్రీ అనిల్ సాగర్ దంపతులు రూ.1,00,116ల విరాళాన్ని అయ్యప్ప సేవా సమితి సభ్యులకు అందజేశారు.

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మత